క్లుప్తంగా

గ్రామకంఠం భూములు కాపాడాలి

చౌటుప్పల్ : గ్రామకంఠం భూములను కాపాడాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబులు సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోరారు. గ్రామకంఠం భూములకు అనుసంధానంగా ఉన్న సర్వే నెంబర్‌లతో కొంత మంది డాక్యూమెంట్లు తయారు చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. లక్కారంలోని శ్మశానవాటికలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ కోరారు. చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లుపాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ పోగుల ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి శ్రీ క్రిష్ణ, మార్కెట్ ఇన్‌చార్జ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్‌గా ఎండీ.గౌస్‌బాబా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న గౌస్‌బాబా బదిలీపై మోత్కూరుకు వచ్చారు.

హామీల అమలులో విఫలం

బొమ్మలరామారం : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చి హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ, ధరణీ లోపాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పున్నమ్మ, రమేష్,మల్లేష్, బాల్ నర్సింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ శంఖారావాన్ని విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): సెప్టెంబర్ 3న సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావాన్ని విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గజం పుష్పలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పద్మశాలీ శంఖారావంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పాల్గో ఐక్యతను చాటాలన్నారు. మహిళా విభాగం జిల్లా కమిటీలో స్థానం కోసం మండలాల నుంచి ఉత్సాహవంతులైన మహిళలు ముందుకు రావాలని కోరారు. ఆమె వెంట ఎలగందుల మహేష్, నోముల యాదగిరి, ఉదయ్, పురుషోత్తం పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ సోమవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు సాయి నివాస్, వాహేద్, వసీమ్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: ఈ నెల 29న నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు సుంచు ఆంజనేయులు, బీబీనగరం బాబు అన్నారు. మండలంలోని కాచారం గ్రామంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

యాదాద్రిలో డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్టా అలంకారమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

భువనగిరిటౌన్ : క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దర్గాయి హరిప్రసాద్ అన్నారు. సోమవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాజీవ్ ట్రోఫి 2023ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో , ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీపై అవగాహన

బీబీనగర్: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకంపై సోమవారం ఆరోగ్యశ్రీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ నాగరాజు, టీం లీడర్ వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ కల్పన, ఆరోగ్య మిత్ర శారద, జ్యోతి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాలపై ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ నర్సింహాచారి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, ఆరోగ్య మిత్ర ప్రసంద , కృష్ణలీల, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

పశువులకు వైద్యం అందేదెలా?

- మండలంలో ఏర్పాటు చేయని పశు వైద్యశాల
- మూగజీవాలకు అందని వైద్యం
- ఇబ్బందులు పడుతున్న రైతులు



మండల కేంద్రంలో మూసి ఉన్న పశు వైద్య ఉప కేంద్రం

మోటకొండూర్: మండల కేంద్రంలో ప్రాథమిక పశువైద్య కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో మూగ జీవాలకు వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయి. మండలాల పునర్విభజనలో భాగంగా 2016లో 4మండలాలకు చెందిన 18గ్రామ పంచాయతీలను కలిపి మోటకొండూర్ మండలాన్ని ఏర్పాటు చేశారు. పునర్విభజనలో భాగంగా నూతనంగా ఏర్పడిన మోటకొండూర్ మండలంలో మూగ జీవాలకు వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. మోటకొండూర్, చాడ, మాటురు గ్రామాల్లో ఉన్న పశు వైద్య ఉప కేంద్రాల ద్వారానే వైద్య సేవలు అందుతున్నాయి. ఈ సబ్ సెంటర్లన్నింటికీ కలిపి యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామ పశువైద్య కేంద్రం డాక్టర్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించి నెట్టుకొస్తున్నారు. దీంతో మండలంలో పశు వైద్యులు, సిబ్బంది లేక మూగ జీవాలకు పూర్తిస్థాయిలో చికిత్స అందడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత..

మండలంలో ఉన్న సబ్ సెంటర్‌ల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఒక్కొక్క సబ్ సెంటర్‌లో ఒక పశుసహాయకుడు మాత్రమే ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పశుసహాయకుడు ఫీల్డ్‌కు వెళ్లిన సమయంలో సబ్ సెంటర్ పూర్తిగా మూసేస్తుండడంతో మూగ జీవాలకు సరైన సమయంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. సబ్‌సెంటర్లలో అసిస్టెంట్ సబార్డినేట్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. వీరి నియామకంపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో అరకొర సిబ్బందితోనే వైద్యం అందిస్తున్నారు. దీంతో అనారోగ్యానికి గురైన పశువులకు వైద్యమందక మృతి చెందుతున్నాయి. కొంతమంది రైతులు తమ పశువులను ప్రైవేటు సిబ్బంది, గోపాల మిత్రలను ఆశ్రయిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతర మండలాల్లోని పశు వైద్యం పశు వైద్య కేంద్రాలకు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మండల కేంద్రంలో పశువైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి డాక్టర్, ఇతర సిబ్బందిని నియమించాలని పాడి రైతులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“ రెండు నెలల క్రితం నవాబ్ పేట అంగడిలో 80వేల ఖరీదు చేసి సూడితో ఉన్న ఆవును కొనుగోలు చేశాను. మండలంలో పశు వైద్యశాల లేకపోవడంతో సరైన వైద్యం అందలేదు. ఈ నెల 16న ఆవు ఈనగా మృతి చెందిన లేగ దూడ జన్మించింది. మండల కేంద్రంలో పశువైద్యులు, సిబ్బంది కొరత ఉండడంతో పశు వైద్యానికి ఇబ్బందులు పడుతున్నాం.

– కందుల పరుశరాములు, పాడి రైతు, ఇక్కుర్తి

పశు వైద్యశాలను ఏర్పాటు చేయాలి



“ మోటకొండూర్ మండల కేంద్రంలో పశు వైద్యశాలను ఏర్పాటు చేయకపోవడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పశువైద్య కేంద్రం లేక మూగజీవాలకు వైద్య సేవలు అందక మృతువాత పడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పశు వైద్యశాలను ఏర్పాటు చేయడంతోపాటు పశు వైద్యులను, సిబ్బందిని నియమించాలని కోరుతున్నాం. – యెల్లంల సంజీవరెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

కేసీఆర్ నేతృత్వంలో అగ్రగామిగా తెలంగాణ



సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, పక్కన డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిచిందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం నిర్వహించిన ఆలేరు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధిలో ఎక్కడ వెనక్కి తగ్గలేదన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతూ.. ప్రజల వద్దకు వెళ్లి అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఒకప్పుడు కరువు నేలగా ఉన్న ఆలేరు నియోజకవర్గం నేడు సస్యశ్యామలంగా మారిందన్నారు. ఇటీవలనే గుండాల గ్రామాన్ని దత్తత తీసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభివృద్ధి కోసం రూ.35కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఇక ఆలేరులో మహిళా ప్రాంగణం కోసం సీఎస్ఆర్ నిధుల కింద ఎమ్మెల్సీ కవిత రూ.50లక్షలు మంజూరు చేశారని, ఇండోర్ స్టేడియం పూర్తి చేసేందుకు రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. గంధమల్ల రిజర్వాయర్‌ను వందశాతం పూర్తి చేస్తామన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కొంత మంది ప్రతిపక్ష నాయకులు పల్లె నిద్ర అంటూ ప్రజలను మభ్య పెట్టి, అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తరువాత తొలిసారి యాదగిరగుట్టకు వచ్చిన ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలకు నాయకులు ఘన స్వాగతం పలికారు. సురేంద్రపురి సమీపం నుంచి యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠద్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, గుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, నాయకులు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, పాపట్ల నరహరి, బొట్ల యాదగిరి, బీసు చందర్‌గౌడ్, పుట్ట మల్లేష్, కవిడే మహేందర్, బీబీనగరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పెద్ద చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వృత్తుల వారు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అబ్బగాని వెంకట్, ఇట్టబోయిన గోపాల్, జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, గోమారి సుధాకర్, ఊదరి సతీష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సంజయ్ బాబు, నర్సింగ్ రావు, డైరెక్టర్ రూసీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

చౌటుప్పల్ : రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామ శివారులో రూ.70లక్షలతో చేపట్టనున్న పెద్దకొండూర్–పర్రెబావి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు, మండలాల నడుమ రోడ్ల నిర్మాణంతో ప్రజాసంబంధాలు సైతం మెరుగవుతాయన్నారు. మండలంలో నూతన బీటీ రోడ్లు, మరమ్మతు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొండూర్, మసీదుగూడెం సర్పంచ్‌లు కాయితి రమేష్, వాకిటి భూలక్ష్మీభూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, ఆర్ఎస్ఎస్ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్, నాయకుడు ఎడ్ల మహేందర్‌రెడ్డి, బద్దం పాండురెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, గుండెబోయిన అయోధ్య, మల్లయ్య, ఇస్తారి, యాట యోగానందం, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, పాక రమేష్, బోరెం ప్రకాష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

జాబ్‌మేళా ఉందంటూ తప్పుడు సమాచారం

–ఇబ్బందులు ఎదుర్కొన్న అభ్యర్థులు

భువనగిరిటౌన్ : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 28న జాబ్‌మేళా ఉందని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం రావడంతో సోమవారం అభ్యర్థులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయానికి తరలివచ్చారు. జాబ్‌మేళా లేదని, ఈనెల 25న జాబ్ మేళా జరిగిందని అధికారులు చెప్పడంతో అభ్యర్థులు అవాక్కయ్యారు. జాబ్‌మేళా 25వ తేదీన ఉండగా పొరపాటున 28వ తేదీ అని సామాజిక మాధ్యమాల్లో వచ్చిందని ఉపాధి కల్పన కార్యాలయం సిబ్బంది తెలిపారు. జాబ్‌మేళాకు సుమారు 80 మంది హాజరు కాగా జూనియర్ అసిస్టెంట్ వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వివిధ దినపత్రికలో జాబ్‌మేళా 25కు బదులు 28న తప్పుగా ప్రకటన చేశారని 28న వచ్చిన అభ్యర్థులు మరో తేదీ ప్రకటిస్తామని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.సాహితి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన అభ్యర్థుల నుంచి దరఖాస్తు పత్రాలు స్వీకరిచామని కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి మరో తేదీ ప్రకటించి ఆన్‌లైన్‌ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన మున్సిపల్ కమిటీ కార్యకర్తల ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచే చర్యలకు స్వస్తి పలకాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబాషరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, సుల్తాన్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, వెంకటేష్, వెంకటయ్య, ధనుంజయ, గోవర్ధన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్లేష్, వల్లందాసు సతీష్, శ్రీనివాస్‌చారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి

భువనగిరి : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా ఆలోచించాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ ఉండేలా చూసుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించి ధృవీకరణ పత్రాలను వాహనం వెంటనే ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మధుసూదన్, ఎస్సైలు విజయకృష్ణ, వెంకటేష్, ఆటో యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, లైట్ మోటార్స్ వెహికల్ ట్యాక్స్ యూనియన్ అధ్యక్షుడు కామిల్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

మోటకొండూర్: మండలంలో సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించాల్సి ఉండగా కోరం సభ్యులు హాజరు కాకపోవటంతో సమావేశాన్ని మంగళవారానికి వాయి దా వేశారు. సమావేశానికి ఎంపీపీ పైళ్ల ఇందిర, నలుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. సమావేశానికి ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాలేదు. సమావేశానికి ఎంపీడీఓ వీరస్వామి, ఏఓ సుజాత, ఎంఈఓ కృష్ణ, ఏపీఎం సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాకేష్, శుక్లా, వినోద్, క్రాంతిరేఖ, జ్యోతి, సర్పంచ్‌లు వడ్డెబోయిన శ్రీలత, పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్‌రెడ్డి, పాండు, దూదిపాల మున్నీలు హాజరయ్యారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మునుగోడు అసెంబ్లీ స్థానంలో పోటీ చేసేందుకు సీనియర్ కార్యకర్తగా, మైనార్టీ వర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ హన్నుభాయ్ సోమవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో కాసాని జ్ఞానేశ్వర్ దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో బడుగు లక్ష్మయ్య, సిలివేరు నర్సింహ్మా, గుమ్మడి అంజిరెడ్డి, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, గోవిందాచారి, రఘుపతి, వెంకటేశం, లింగాచారి, కోటేశ్వర్, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్, వహీద్, ఘని, జహంగీర్, సాదిఖ్, అయోధ్య ఉన్నారు.

యాదవులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

భువనగిరి : యాదవులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని శ్రీ కృష్ణ యాదవ సంఘం కమిటీ సభ్యుడు బెల్లి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వట్టె జానయ్య అక్రమ కేసులు పెట్టి 14 రోజులు రిమాండ్‌కు తరలించడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేసేందుకు మంత్రి జగదీశ్ రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, ఎర్రబోయిన రమేష్, ఏడుమేకల మహేష్ యాదవ్, పాండు, సత్యనారాయణ, బాలనర్సింహ, నవీన్ పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులతో మళ్లీ అసెంబ్లీలో అడుగు పెడతా



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట : ప్రజల ఆశీస్సులతోతో మళ్లీ అసంబ్లీలో అడుగు పెడతానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రామన్నపేటలో ఆ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాతో ప్రజల వద్దకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్ సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, ఉప్పు ప్రకాష్, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, మహేందర్‌రెడ్డి, సతీష్, పున్న జగన్మోహన్, నీల దయాకర్, రమేష్, బందెల రాములు, బద్దుల రమేష్, సాయి, రమేష్, వెంకటేశం, బాలమణి, ముత్తయ్య పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించాలని వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామం మీదుగా ఆర్టీసీ బస్ సర్వీస్‌లను పునరుద్ధరించాలని కోరుతూ గ్రామానికి చెందిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దేప శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ ఆర్ఎం, డిపో మేనేజర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి బస్సులు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో తడకమళ్ల సురేష్, మహేష్, సిరాజొద్దీన్, లింగస్వామి, సాయి, వెంకటప్రసాద్, తిరుమల్ పాల్గొన్నారు.

రూ. 18వేల వేతనం ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): ఆశ కార్యకర్తలకు రూ. 18వేల వేతనం ఇవ్వాలని నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆశ కార్యకర్తలు సరిత, పద్మ, శిరీష, రజిత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల అశోక్‌రెడ్డి

మోత్కూరు : రైతుల సంక్షేమమే ధ్యేయం రైతు సేవా సహకార సంఘం ధ్యేయమని ఆ సంఘం చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో రైతు సేవా సహకార సంఘం 19వ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా సహకార సంఘంలోని 469 మంది రైతులకు పంట రుణాలు మాఫీ అయినట్లు తెలిపారు. పంట రుణాల వడ్డీ సకాలంలో చెల్లించి తమ అప్పులను రెన్యువల్ చేసుకోవాలని కోరారు. 500 మెట్రిక్ టన్నుల గోదాం, 7 మడిగల నిర్మాణం పనులకు వచ్చే నెల 25న జరిగే సర్వసభ్య సమావేశం సందర్భంగా శంకుస్థాపన చేయడానికి సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి, కారుపోతుల ముత్తయ్య, దేవసరి రాములు, బుషిపాక సుజాత, సీఈఓ కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



రాస్తారోకో చేస్తున్న బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు

భువనగిరి : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుందన్నారు. అనంతరం పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి బైరు మణికంఠ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన శంకర్, బాలాజీ నాయక్, ఈర్లపల్లి వెంకటేష్, మల్లేష్, సాగర్, రాజ్‌కుమార్, సుమలత, విఘ్నేశ్వరీ, శ్రీలత, వనిత పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తులతోనే ఆదరణ

భువనగిరి : నాణ్యమైన పాల ఉత్పత్తులను అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందగలుగుతామని మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. భువనగిరిలోని కొత్త బస్టాండ్ సమీపంలో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్ డెయిరీ పార్లర్‌ను సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, సోమిరెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని వేల్పుపల్లి గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, జెడ్పీ వైస్‌చైర్మన్ బీకూనాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణిశ్రీఅమరసింహా రెడ్డి, ఎంపీటీసీ కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, ఉపసర్పంచ్ చందర్ నాయక్, గొర్రెల, శ్రీశైలం, జనార్దన్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

భువనగిరి : మున్సిపాలిటీలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ భువనగిరి తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ జిలా అధ్యక్షుడు పాదరాజు సునీతకుమారీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

టికెట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలి

భువనగిరి : అన్ని రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించాలి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నరేందర్ మహారాజ్ అన్నారు. సోమవారం వలిగొండ మండలకేంద్రంలో నిర్వహించిన ధర్మ సామాజ్ పార్టీ సమావేశంల ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీల అధ్యక్ష పదువులు బీసీ, ఎస్సీ,ఎస్టీలకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నర్సింగ్, సురేష్, ఎర్ర రాకేష్,ప్రవీణ్,స్వామీ, శ్రీకాంత్, పరుశురాం,కిరణ్, నవీన్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత

గుండాల : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన లైసెన్స్‌ల మేళాలో దరఖాస్తు చేసుకున్న మండలంలోని సుద్దాల గ్రామ యువకులకు సోమవారం లెర్నింగ్ లైసెన్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ ఉపేంద్ర, జి.పాండరి, గూడ రవి, అయిలయ్య, మధుసూదన్ గౌడ్, బడక మల్లయ్య, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపే ట: మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన కొత్తోజు నరేష్ తండ్రి మల్లయ్య మృతి చెందాడు. సోమవారం 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 10వేల ఆర్థికసాయాన్ని నరేష్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో రాజం నగేష్, బాల్థ మహేష్, నరేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ చైర్మన్ సుధాకర్‌రావుకు సన్మానం

మోత్కూరు : ఆరోగ్యశ్రీ చైర్మన్‌గా నియామకమైన పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే నెమురు గొమ్ముల సుధాకర్‌రావును రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి సోమవారం కొడకండ్ల మండలం వడ్డె కొత్తపల్లి గ్రామంలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సుధాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. మంగళవారం తొర్రూరులో నిర్వహించనున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని సుధాకర్‌రావును ఆహ్వానించారు.

సంక్షిప్త సమాచారం

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

యాదగిరిగుట్ట: తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పల్లెపాటి సత్యనారాయణను నియమిస్తూ సోమవారం మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్‌ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు.

టీపీసీసీ ఇన్‌చార్జ్ అధికార ప్రతినిధిగా మేడి రవిచంద్ర

రామన్నపేట : భువనగిరి పార్లమెంట్ టీపీసీసీ ఇన్‌చార్జ్ అధికార ప్రతినిధిగా మేడి రవిచంద్రను నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్‌కుమార్‌గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా వెంకటేశ్

చౌటుప్పల్ : యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన కొత్త వెంకటేష్ ను నియమిస్తూ సోమవారం మండల అధ్యక్షుడు మాదగోని శేఖర్ నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, పెద్దగోని రమేష్, వెంకటేష్, చంద్రశేఖర్, ఆజాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో 10జీపీఏ సాధించిన ఇద్దరు విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ బండమీది మల్లేష్ సమకూర్చిన రూ.10వేల నగదు పురస్కారాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి మాధవరెడ్డి, వెంకటేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

గుండాల : మండలంలోని రామారం గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బబ్బూరి గాయత్రి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ సర్పంచ్ సుధాకర్, పరశురాములు, నవీన్, మల్లేష్, యాదగిరి, పిట్టల నరేష్ పాల్గొన్నారు.